ద్రాక్ష తోటలు

ఇండియాలో సుమారు 1,420 ఎకరాలలో ఏటా 120 లక్షల రూపాయల విలువచేసే 2 లక్షల నుజుగుల ద్రాక్ష పండించబడుతున్నవి. ఉద్యానవన శాస్త్రవేత్తలో కాస్తోంబుస్నవారికి ద్రాక్షపళ్లను పండించడం ఎంతైనా లాభసాటి వ్యాప్తి అని చెప్పవచ్చును.

ఎకరం ఒక్కంటికి 10,000 పౌన్లు మొదలు, 15,000 పౌన్లు వరకు ద్రాక్షపళ్లు ఉత్పత్తి అవుతాయి. ప్రతి ద్రాక్ష తీగెకు 35 మొదలు 50 వరకు గుత్తులు కాస్తాయి. ఎక్షిడాదికి ఎకరానికి 50000 పౌన్లు పండు పండింది. ద్రాక్షపళ్ళ ఉత్పత్తిలో ప్రపంచ సగటు ప్రమాణం 35,000 పౌన్లకు మించలేదు.

భారత వ్యవసాయాధికోపనా సంచాలకులవారు హైదరాబాదులో మార్చి 17 నుంచి 19 వరకు ఏర్పాటుచేసిన అఖిల భారత ద్రాక్షపళ్ళ ప్రదర్శనలో దక్షిణాదిన, పశ్చిమ భారతదేశాలలోనూ పండించిన పంట రకాలు సమూనాలు ప్రదర్శించబడినవి.

ద్రాక్ష తీగెల పెంపకంవల్ల ద్రాక్షపళ్లలవిలవడమే కాకుండాపాటి కాండం నుంచి ఆర్థాలేక్ట్ కార్బన్ లభిస్తుంది. రంగుల తయారీల్లోనూ, మిఠాయిల ఉత్పత్తిలోను యీ పదార్థం ఉపయోగించబడుతుంది. ద్రాక్షపళ్ళ రోలునుంచి ఒక విధమైన జిగురు పదార్థం లభిస్తుంది. ఎత్తైనాల నుంచి, నూనె, నూనె పిట్టు లభిస్తాయి. ఈ నూనెను అవిసి, నూనెలో కలిపి విన్న భిన్న పర్యాలు ఇయారు చేయడంలో ఉపయోగిస్తారు. లేదా బుడ్డచేసిన అనంతరం ఈ నూనెను వంటకాలలో ఉపయోగించవచ్చును.

ఈ వ్యవసాయానికి పెట్టుబడి కొంచెం ఎక్కువే అయినప్పటికీ, యితర పంటలకన్నా ఎక్కువ తీవ్రంగా కృషి చేయవలసి ఉన్నప్పటికీ, ప్రతిఫలం అనుగుణంగానే లభిస్తుంది. కనుక ఇది లాభసాటి వ్యవహారమే అని చెప్పవచ్చును.

ద్రాక్షతీగె ఇతర పలవృక్షాలకన్నా ఎక్కువ కాలం జీవిస్తుంది. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా వుండే వ్యవసాయం సరిగా నిర్వహిస్తే, ద్రాక్ష తీగెలు 50 సంవత్సరాలు కాపు కాస్తూనే ఉంటాయి.

ఇండియాలో యీ పంటను అభివృద్ధి చేయడానికి ఇంకా చాలా అవకాశం ఉంది. ఇండియా ఏటా విదేశాలనుంచి 8,000 టన్నుల ద్రాక్షపళ్ళను, సుమారు 8,000టన్నుల ఎండు ద్రాక్షపళ్ళను దిగుమతి చేసుకుంటున్నది దీనినిబట్టి యీ పంటను ఎంత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉందో బోధపడుతుంది. అదేకాక, దేశంలో అనేక ప్రాంతాలు యీ పంటకు అనువైనవి వున్నాయి.

ద్రాక్ష పంట పండించిన చాలా కష్టమని సామాన్యంగా అనుకుంటారు. కాని అది నిజం కాదు. గులకరాయి నేల, ఇంకమట్టి నేల యింకా ఇతర రకాల నేల్లో ఇది ఏవుగా ఎదుగుతుంది. నిస్సారమైన భూములలోకూడా దీనిని పెంచవచ్చును.

కాని నల్ల ఇంకమట్టి నేలలోనూ, ఎర్రనేల్లోనూ ఇది ఇతరత్రా పంటే ఎక్కువగా ఏవుగా పెరిగి కాపు కాస్తుంది. దీనిని నీటి కొరత కూడా అంతగా బాధించదు. కాని నీరు ఎక్కువైతే మాత్రం పంటకు చెరుపు కాబట్టి ద్రాక్ష పండించే ప్రాంతంలో మిగులు నీరు ఫలవకుండా పారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయాలి.

శీతకాలంలో ద్రాక్ష తీగె పూలు పూస్తుంది. జనవరి-ఫిబ్రవరి, ఏప్రిల్‌లో పండ కోతకు వస్తుంది. ఇతర ప్రాంతాలలో పంట పండవానికి రావడం కొంత ఆలస్యం అవుతుంది. గ్రీష్మకాలం రావడం క్షేత్రం నిర్జలంగా ఉండడం యిందుకు అవసరం.

ప్రకృతి ధర్మాన్ని బట్టి ద్రాక్ష తీగె మైకి ఎంత దూరమైనా పాక గలదు. కాని దానిని వరిగా మళ్ళించి మధ్యమధ్య తలలు కత్తిరించకపోతే, కాపు సరిగా కాయదు. కొన్ని కొన్ని రకాల తీగెల విషయంలో కొన్నికొన్ని ప్రక్రియలు అవలంబించవలసి వుంటుంది. వాతావరణ పరిస్థితుల్ని బట్టి యీ పద్ధతులను మారుస్తూవుండాలని ఫలపరిశోధనలయాలలో జరిగిన పరిశోధనలవల్ల తేలింది. ద్రాక్ష తీగెను ముందు కొంచెం కాపాడి వ్యాధులు రాకుండా సకాలంలో తగు చర్యలు తీసుకున్నట్లయితే కాపు యిబ్బడి ముబ్బడిగా కాస్తుందనడానికి సందేహం లేదు.

1951-52-53 సంవత్సరాల ఆడిట్ రిపోర్టులో భాక్రా-నంగల్ ప్రాజెక్టు పని విషయంలో జరిగిన అవకతవకలు అన్నీ వివరించబడినవి. ఈ విచేకిత వంజాలు విధాన సభలో గురువారంనాడు ప్రతిపాదించబడింది.

విరుదునగర్ టెక్స్‌టైల్ మిల్స్ లిమిటెడ్,

సూలకర్తలు-విరుదునగర్

నిర్వాహకులు: త్యాగరాజ శెట్టి అండ్ సన్సు లిమిటెడ్,

200 నూతన పవర్ లూమ్స్ గలది

VIRUDHUNAGAR TEXTILE MILLS LTD. VIRUDHUNAGAR

మా యొక్క గోపురం మార్కు V. T. 17100 గుర్తుగల సయిను రకాలే వాడుడు

కావలసిన వాటికి క్రింది అడ్రసుకు వ్రాసుకోవలెను:

విరుదునగర్ టెక్స్‌టైల్ మిల్స్ లిమిటెడ్,

"మీనాక్షి విలాసము" తిరుప్పరంకున్రం రస్తా, మధురై. S. I.

టెలిగ్రాం: "VEETEEMILL" ఫోను: 1 & 414.

సోవియెట్ యూనియన్ ప్రథమ ఉపప్రధాని మికోయన్ సపరివారంగా మార్చి 28 వ తేదీన రాజఘాట్‌లోని గాంధీజీ సమాధిని దర్శించి పుష్పగుచ్ఛాలు సమర్పించారు

ధర్మపత్ని ★

చిన్నకథ

రచన — ఇసుకపల్లి దక్షిణామూర్తి

"ఎవరే యింట్లో...." తలుపు వగిలి పోయేటంత గట్టిగా దబదబాదుచూ శివరావు పొలికేక పెట్టాడు.

"ఎస్తున్నానండీ....." అనికి పోయిన కంఠ ధ్వని యింటిలో నుంచి వచ్చింది.

"ఎవరంటే యింట్లో" శివరావుతోబాటుగా వచ్చిన శశి గోముగా అడిగింది. శశివైపు తిరిగి నూటిగా మాటలాడటానికి సంకోచించాడు అతను. నోరు తెరిస్తే దొంగ సారాయి వాసన గప్పుమని వైకి వచ్చేటట్టుంది. తలుపును యింకా దబదబా బాదుతూ "ఏవి మనిషి శశీ...." అన్నాడు.

శశి ఆలస్యం మించి పోరే ప్రశ్నించవలచుకోలేదు. అయినా ఆరోజు యిల్లూ వాకిలీ నిర్లక్ష్యంగా తెరవని తలుపు ఎంత చూసింది. శివరావు తలుపు గొళ్ళెం ఎప్పుడు చేస్తూనే వున్నాడు.

"పాలు పొంగి పోతుంటే దింపేటప్పటికి ఆలస్య మయిందండి" తలుపుతీస్తూనే సుమతి తడబడిందయితే గొణిగింది.

"కొంపకొచ్చేటప్పటికి నువ్వు నప్పుడూ ఏడ్చింది ఒక్కరోజు తగులడిందిగదా.... ఎప్పుడూ దరిద్రపు ముఖమూ నువ్వూను...."

శివరావు తెరుచుకుంటున్న తలుపును దభేలు మని లోపలకు తోసుకొనివెళ్లాడు. శశి సుమతి ముఖారవిందాన్ని పరీక్షిస్తూ వయ్యారంగా గదిలోకి అడుగుపెట్టింది.

సుమతి తెల్లబోయింది శశిని చూడగానే. తనింటిదగ్గర మాడటం యిదే మొదటిసారయినా ఆదివరకు అనేకసార్లు పెద్ద బజార్లోనూ, కూరల మార్కెట్టుదగ్గర చూసింది. యిప్పుడు పోల్చుకునే స్థితిలో లేదు.

పెల్లిగా అడుగులు వేసుకుంటూ వంటింట్లోకిపోయి వేడినీళ్ళ చెంబు తీసుకునివచ్చి వాకిట్లో అడుగుమీద పెట్టింది. దండెంమీద ఆరవేసిన తువ్వాల మూగవెన్నెలలో తెల్లగా కనపడుతోంది.

"కాళ్లు కడుక్కోండి....అన్నం వడ్డిస్తాను...." సుమతి మెల్లిగా గదిలోకివస్తూ అడిగింది. శివరావు గుడ్లు రిమాడు వాకిట్లోకి గబగబావస్తూ.

సుమతి అతని వెంటనే నడిచింది, చేతుల మీద నీళ్ళుపోస్తూ అతిమెల్లగా ఆమె ఎవరండీ అంది.

'కాళ్లు కనపడటంలా' అంటూ గదమాయిద్దామనుకుందిగాని శశి ఎందుకనో చాలా మందహాసంతో సమాధానం చెప్పేసింది శివరావు నోటివెంట మాటరాక మునుపే" కాబోయే ఆమ్మగారినని. ఆ మాట అంటూ శశి సిగ్గు ఆభినయించింది కూడా.

'ఆ' అంటూ చెంబుపదిలేసింది సుమతి. కాలిమీద నీళ్ళతో చెంబు పడగానే శివరావుకు గంగపెరుకు లేస్తినట్లయింది.

'పో....పాడుపందా అని....నేను యింటికి వచ్చేటప్పటికి మీ వాళ్ళింటికి పోయి కూలబడి అప్పుడే పార్కులో గడియారం గంటలు కొట్టింది. ఆవరిస్తూ లేద్దామా వద్దా అనుకుంటూ వుండిగానే గది తలుపులు తెరుచుకుంది.

చంద్రా స్వమానం అయిపోవడంవలన సుమతిని గుర్తుపట్టలేక పోయాడు. శశికూడా గుర్తుపట్టలేకపోయింది. శశి ఆ ముసుగును చూచి భయపడి కెవ్వున కేకపేసి శివరావును గట్టిగా కౌగిలించుకొంది.

సుమతి అలికిడికి గబుక్కున లేచి విలవిలబడి 'నేనేనండి ...'అంది వెంచినతల ఎత్తకుండానే.

'పాడుదాన నువ్వేటే....యింకా ఎవరో అనుకొని హడలిపోయాను....' శశి ఆడసింహంలా మీదకురికి పెళ్ళమని చెంపమీద కొట్టింది. సుమతికి నిద్రముట్టు బాగా వదలిపోయింది. శివరావు కంగారు పడిపోయాడు. శశి తొందరపడి చెయ్యిచేసుకోబుందని అతి నెమ్మదిగా అనుకోలేదు. శశి నవ్వుతూ చాలా గొప్పపని చేసినదాపలాగా శివరావు వంక చూసింది.

'పొమ్మంటే యిక్కడే ఆపోరించాలే....' శివరావు చూంగానే వుండి ఎక్లు పటపటలాడిందాడు.

'యింత తతతిక్క మనిషిని ఎక్కడా చూడలేదు కట్టుకున్న పెళ్ళాంలాగా కొంపదిలి పెట్టకు డా యిదే చీపిని....పంపించెయ్యరాదుటండీ మళ్ళీ యీ కొంపలో అడుగు పెట్టదని చెప్పి'' శశితాపీగా కుడికాలి బోటన వేలు నేలమీద రాస్తూఅంది.

సుమతి అభిమానం బాగా రెచ్చిపోతున్నట్లయింది. ఎదంచేత్లో చెంపని పట్టుకుని నడుం గోడకి ఆ నించి "నే నేం నని మనిషిని గాదు....పెద్దలంతా చేరి ఈయనకు చేసిన ధర్మపత్నిని'' అంది.

శశినల్లబారిపోయి మట్టులు కమ్మిన చంద్ర బింబంలాగా అయింది. శివరావు ధూం ధాంలాడుతూ గబగబ గదిలోకి నడవబోయాడు.

శశి అతని పొక్కాను గట్టిగా పట్టుకుని ఏదో మాట్లాడబోయి ఆయాస పడుతూ వక్కాగుంజు గుంజింది. శివరావు పులిక్కిపడి వెనక్కి వరిగాడు.

"ఒకరి జీవితాన్ని నాశనం చేసింది కాక నా జీవితాన్ని గూడా పాడుచేస్తావు సరా...." చూరులోనుంచి చీపురుకట్ట తీసి పిడేలు మని శివరావు ముఖంమీద కొట్టింది. సుమతి పరుగెత్తుకుంటూ వచ్చి చీపురు కట్టలాగి అవతల పాడేసి "నా ఎదుట నా రక్తను కొడతావా పిగ్గులేదు. యిందాక నన్నవమానం చేస్తే పూరుకున్నా గాని ఆయన్ని ఏమన్నా అన్నావంటేనా...." అంటూ శశిమీద విరుచుకు పడింది.

శశి మరింత తెల్లబోయింది. శివరావు మాట్లాడలేదు. శశి గొంతు మరింత పెద్దది చేసి 'నిన్నేం చేస్తానో చూడు.. రేపు ఆఫీసులో నిన్ను అవమానం పాలుచేసి నీ వుద్యోగం వూడతీయించకపోతే చూడు....' హుంకరిస్తూ వాకిట్లోకి బయలుదేరింది.

సుమతి ఆమె పాదాలమీదపడి 'భర్త అవమానంపాలై వుద్యోగంలేక అలమటిస్తుంటే ఏ స్త్రీ అయినా సహిస్తుందా చెల్లీ.... నన్ను క్షమించి కరుణిస్తానని మాట యిస్తే గాని నీపాదాలు వదలను' అంది. తనతలంతా నీటిచుక్కలతో తడిసిపోగానే సుమతి కళ్లెత్తి పైకి చూసింది. శశి కళ్ళు 'లే అక్కా' అంటున్నాయి. శశి సుమతిలో కలిసిపోయింది. శివరావు విడిగా నిలబడిపోయాడు.

ఏప్రిల్ 5

మహారాష్ట్రంలో హర్తాళ్

జరపాలని సమితి విజ్ఞాపన

పూనా, మార్చి 30—ఏప్రిల్ 5 వ తేదీన బొంబాయి నగరంలో మినహా మహారాష్ట్ర మొత్తంలో హర్తాళ్ జరుపవలెనని అఖిలపక్ష సంయుక్త మహారాష్ట్ర సమితి నేడొక విజ్ఞాపన చేసింది.

ప్రస్తుతం బొంబాయి శాసన సభలో చర్చించబడుతున్న రాష్ట్రాల పునర్విభజన బిల్లువల్ల ప్రజల వ్యతిరేకాభిప్రాయాన్ని వ్యక్తపరచడమే ఈ హర్తాళ్ లక్ష్యం.

కొలంబో, మార్చి 30—కొలంబోలో ఏడాదికి వ్యక్తి ఆదాయం 1954 లో 572 రూపాయలకు పెరగగా 1955 లో 593 కు హెచ్చినదని లంక సెంట్రల్ బ్యాంకు తన వార్షిక నివేదికలో పేర్కొన్నది.

దశాంశ పద్ధతి: వర్తక, వాణిజ్యాలలో మోసం తగ్గించడానికి సముచిత మార్గం

రచన — శ్రీ పీతాంబరపంత్

మన భారతదేశంలో కొలతలు, తూనికలు పద్ధతులు ఒక్కొక్కచోట ఒక్కొక్క రకంగా వున్నవని సర్వసామాన్యంగా అందరికి తెలుసు. ఇంతకంటె చిత్రం ఏమిటంటే, ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి ఆ విధమైన తేడా లుండిదిమేగాక, ఒకే ప్రాంతంలోని వేర్వేరు స్థలాలలో వేర్వేరు పద్ధతులు అమలులో వుండడం. ఇంతకంటె ఆశ్చర్యకరమైన విషయం మరొకటున్నది. ఒకే పేరు గలిగిన కొలత లేక తూనిక ప్రమాణం, విలువలో తేడా వుంటుంది. ఒకచోట ఒక మణుగును 280 తులాలయితే మరొకచోట పేరొక్క విలువ వుంటున్నది. అదే విధంగా దేశం మొత్తంమీద 100 రకాల మణుగులు వాడుకలో వున్నాయి. వాటి విలువ 200 తులాల నుంచి 8320 తులాల వరకు వుంది. ఆ సలు ప్రమాణంగా నిర్ణయించబడిన మణుగును తులాలు 3,200.

నేషనల్ శాంపిల్ సర్వేవారు సంవత్సరానికి రెండు, మూడు సార్లు ఆర్థిక, సాంఘిక రంగాలకు సంబంధించిన వివిధ విషయాలపై దేశవ్యాప్తంగా పరిశీలనలు జరుపుతారు. కొలతలు, తూనికల విషయంలో ఆ సంస్థ జరిపిన పరిశీలనలను చూస్తే అత్యాశ్చర్యకరమైన యీ తేడాలు మనకు స్పష్టమవుతాయి.

భారతదేశం మొత్తంమీద 1100 గ్రామాలను నమూనాలుగా ఎంచుకొని ఆ సంస్థవారు కొలతలు, తూనికల విషయంలో పరిశీలనలు సాగించారు. ఆ గ్రామాలన్నింటిలోను తూనికల విషయంలోను 143 రకాల పద్ధతులు అమలులో వున్నట్లు తేలింది భూమి వైశాల్యం, ఘన పరిమాణాలను నిర్ణయించడానికి అమలులో వున్న పద్ధతులు మరింత అధ్వాన్నంగా వున్నాయి. కొన్ని ప్రత్యేక పదాలు అంటే తులాలు, అడుగులు మొదలైనవి దేశం మొత్తంమీద ఎక్కువ దోష్టవాడుకలోవున్నాటు వాటి విలువలలో తేడా వుటూన్నది. ఉదాహరణకు మణుగులలో 100 రకాలున్నాయి. ఒక మణుగు విలువ 280 తులాలనుంచి 8320తులాలవరకు వుంటున్నది. ఏమాణంగా నిర్ణయించబడిన మణుగు తులాలు 3,200, అదే విధంగా శేరు ఒకటికి 8 తులాలనుంచి 160 తులాలవరకూ విలువ వుంటోంది ప్రమాణంగా తీసుకోబడిన శేరుకి తులాలు 80.

ఆందోళనకరమైన భిన్నత్వం

ప్రజల నిత్య జీవితంలోని లావా దేవీలలో కొలతలు, తూనికల విషయంలోని ఈ వైవిధ్యం, ఈ భిన్నత్వం విపరీతమైన ఆందోళనకు, ఇబ్బందులకు కారణ మౌతున్నది. ఒక చోటుకు మరొక చోటుకు తూనికలలో తేడాలుండడంవల్ల, రైతులు తాను పండించిన పంటకు తన రాష్ట్రంలోనే న్యాయమైన ధర రావడంలేదు. అటువంటప్పుడు తన పంటను యితర రాష్ట్రాలకు పంపితే, ఆ రైతుకు ఏంత నష్టమో ఆలోచించండి వివిధ ప్రాంతాలలోని వివిధ రకాల పన్నుల ధరలు స్థానిక తూనికల పద్ధతినిబట్టి నిర్ణయించబడుతూ వుంటుంది. ఆయా ప్రాంతాలలో వాడుకలో వున్న తూనికల పేర్లలోను, వాటి విలువలలోను తేడా వుంటూన్నందున, ఆ ప్రాంతాల మార్కెట్లలో సన్నిహిత సంబంధంవున్నవారికి తప్ప ఆ ధరల న్యాయా న్యాయాలు సామాన్య రైతులకు అర్థం కావడంలేదు. దాని ఫలితంగా రైతుకు నిస్సహాయ పరిస్థితి ఏర్పడుతున్నది అంతేగాక వర్తకులు ఎక్కువ బరువు తూనికరాళ్ళను వుపయోగించి రైతులను మోసం చేయడం జరుగుతున్నది. అంతేగాక ఆ తూనికల గుణకారం, కూడిక మొదలైన వాటికి సంబంధించిన లెక్కలు సామాన్య రైతుకు తెలియక పోవడం మరొక నష్టం.

వివిధ రకాల విలువలగల యీ తూనికరాళ్ళు, కొలత పాత్రలను అమలులో వుంచినంతకాలం, క్రయవిక్రయ సౌకర్యాలను, ప్రమాణాలు, నాణ్యాల నిర్ణయం, ధరల జాబితాలు మొదలైనవి ప్రవేశపెట్టినా రైతుకు ఎట్టి ప్రయోజనంలేదు. ప్రస్తుత పరిస్థితులలో వివిధ రకాల కొలతలు, తూనికలు కలిగిస్తున్న నష్టాలన్నింటినీ స్థలభావం చేత ఈ వ్యాసంలో వివరించడంలేదు. ఒక్కటి మట్టుకు యదార్థం. కొలతలు, తూనికలకు ప్రమాణాలు సరిగా లేకపోవడంవల్ల, రైతులకేగాక ప్రజా సామాన్యానికి కూడా తీవ్ర నష్టం కలుగుతున్నది. స్వప్రయోజనం కోసం యితరులను మోసిగించే పంచకులకు మాత్రం ఉపయోగపడుతున్నది. కొలతలు, తూనికల విషయంలో స్థానికంగాను, ప్రాంతీయంగాను వాడుకలో వున్న భిన్నభిన్న విధానాలను స్వస్తిచెప్పి, సులభమైన, ఆచరణయోగ్యమైన, తిరుగులేని ఒకే పద్ధతిని దేశమంతటా అమలుజరపడం అత్యవసరం.

కొలతలు, తూనికల విషయంలో ఈ విధమైన సంస్కరణ అత్యవసరమని ఒక శతాబ్దం క్రిందటే గుర్తించబడింది. 1871 వ సంవత్సరంలోనే అప్పటి ఇండియా ప్రభుత్వం కొలతలు, తూనికల విషయంలో దశాంశపద్ధతిని ప్రవేశపెడుతూ, ఒక శాసనాన్ని చేసింది. దురదృష్టవశాత్తు ఆ శాసనాన్ని అమలుజరపడానికి ఎవరూ శ్రద్ధతీసుకోలేదు. అందువల్ల ఈ తికమకలు అదేవిధంగా సాగుతున్నాయి.

కొలతలు, తూనికలకు సంబంధించినంత వరకూ దశాంశపద్ధతిని అమలుజరపాలని భారత ప్రభుత్వం యిటీవల చేసిన నిర్ణయంలోని వుద్దేశ్యం యీ అవకతవకలను సాధ్యమైనంత త్వరలో తొలగించాలనే.

బహుళ ప్రయోజనాలు

దశాంశ పద్ధతిని మన దేశంలో ప్రవేశపెట్టడంవల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. కొలతలు, తూనికల విషయంలో ప్రస్తుతం వాడుకలో వున్న కలవరపాటు విధానాలు తొలగి పోగలవు. వాటివల్ల కలుగుతున్న దుష్ఫలితాలు సమసిపోగలవు. వర్తక వాణిజ్యాల అభివృద్ధికి, జాతి సమైక్య సాధనకు అత్యవసరమైన సక్రమ ప్రమాణాలుగల దశాంశపద్ధతి అమలులోకి రాగలదు. ఈ ప్రమాణీకరణ జాతీయ సాయిలోనేగాక, అంతర్జాతీయ స్థాయిలో కూడ సాధించబడి తద్వారా అంతర్జాతీయ వర్తక, వాణిజ్యాలు విస్తరిల్లగలవు.

దశాంశ పద్ధతిలో కొలతలకు, తూనికలకు ప్రమాణాలు నిర్ణయించడం, వాటిని అమలులో పెట్టడం దాదాపుగా ప్రపంచ వ్యాప్తంగా వున్నందున, అంతర్జాతీయ రంగంలో కూడ సహకారాన్ని సాధించగలుగుతాం. దశాంశ పద్ధతిలో కొలతలు, తూనికల విధానం అమెరికా, బ్రిటన్, కామన్వెల్తు దేశాలు మినహాగా ప్రపంచంలోని యితర దేశాలన్నింటిలోను చట్ట సమ్మతంగా అమలులో వున్న ఏకైక విధానం బ్రిటను, అమెరికాలలోకూడా ఆంగ్ల పద్ధతి (అడుగు-పౌను పద్ధతి) ఎక్కువగా వాడుకలో వున్నా, దశాంశ పద్ధతికి చట్టసమ్మతమైన ప్రతిపత్తి వుండడమేగాక, అది ఎప్పుడు, ఎక్కువగా వాడుకలోకి వస్తున్నది.

ఇంతకంటె ముఖ్యమైన ప్రయోజనం మరొకటున్నది. దశాంశ పద్ధతిని ప్రవేశపెడడంవల్ల, యింతకు ముందున్న భిన్నభిన్న పద్ధతులలోని గుణకారకాండి చాల తగ్గిపోయి అందరికీ సులభంగా అర్థమై, సునాయాసంగా గుణకారాలు చేయవచ్చును. దశాంశ పద్ధతి మణుగులు-శేర్లపద్ధతి, అడుగు-పౌను-గ్యాలను పద్ధతులవలె విశేష ప్రయాసతో కూడినది కాదు. అంతేకాక దశాంశ స్థానాలున్నట్లు, ఈ దశాంశ పద్ధతిలో కూడా ఆధార నిష్పత్తి 10 గా తీసుకోబడినందున ఈ పద్ధతి సులభగ్రాహ్యమే గాక, అత్యుత్తమమైనది కూడా ఆధార నిష్పత్తి ఆవిధంగా ఎందుకు తీసుకోబడింది అనే విషయం తెలుసుకోవాలంటే, మన అంకగణితంయొక్క చరిత్రను కొంత తెలుసుకోవాలి. మన అంక గణితానికి ఆదారభూతమైన ఈ అంకెలకు స్థానాన్నిబట్టి ఒక విలువ, సహజంగా ఒక విలువ వుంటాయని భారతదేశం 1,500 సంవత్సరాల క్రిందటే తెలియజేసింది. ఎట్టి ప్రయాస లేకుండా, తేలికగా లెక్కల కట్టగలగడంవల్ల, మన అంక గణితానికి అత్యధికప్రాధాన్యం ఏర్పడింది.

పై పద్ధతి కనుగొనక పూర్వం, లెక్కల గుణకారం అనేక తికమకలతో కూడి వుండేది. సుమారు 5,000 సంవత్సరాలకు పూర్వమే యూరాపులో లెక్కలు కట్టడానికి రోమను సంఖ్యావిధానం అవలంబించబడేది. కూడికలు తీసివేతలు అబాకస్ అనే గణిత సాదనం సహాయంతో చేయవలసి వుండేది. ఈ నాడు చిన్న తరగతుల్లో చదువుతున్న బాల విద్యార్థులు సైతం సునాయాసంగా చేయగల గణితం, భాగారం ఆరోజులలో చేయడానికి గణిత శాస్త్రంలో విశేష పాండిత్యం అవసరమయ్యేది.

ఈ సందర్భంలో ఒక పాతకాలపు కథ చెబుతాను. పదిహేనవ శతాబ్దంలో ఒక జర్మన్ వ్యాపారి తన కుమారుడికి వాణిజ్య విద్యలో పండితుణ్ణి చేయాలనుకున్నారట. కన కుమారుని ఎక్కడికి పంపితే ఆ విద్య బాగా వస్తుందని ఒక విశ్వవిద్యాలయ ఎండితుణ్ణి సలహా అడిగాడట. ఆ విద్యార్థికి కేవలం కూడికలు, తీసివేతల పాండిత్యం మాత్రం చాలునంటే జర్మన్ విశ్వవిద్యాలయంలో చేర్చవచ్చునని. గుణకార, భాగహారాలు మాత్రం ఇటలీలో బాగా అభివృద్ధి చెందినాయనీ, అట్టి ఉన్నత గణితవిద్య ఒక్క ఇటలీ దేశంలోనే లభించగలదని ఆయన సలహా యిచ్చాడట.

రోమన్ పద్ధతిలో గుణించే విధానాన్ని పరికిస్తే యీనాడు సామాన్యమైన తెలివితేటలు గల వ్యక్తి అంకెలను అతి నేర్పులో గుణించే పద్ధతికి మానవుడి మేదాశక్తితో సంబంధం లేదని స్పష్టపడుతుంది. ఆ రోజులలో సంభవించిన చిక్కులు అప్పుడు వాడుకలో వున్న అంకెలను బట్టి వచ్చినవని, అతి క్లిష్టమైన సాటు పద్ధతి అమలులో వుండేదని, ప్రస్తుతం వున్నంత తేలికైన, విస్పష్టమైన సూత్రాలు లేవని తెలుస్తుంది. ప్రస్తుతం వాడుకలో వున్న స్థానాలనుబట్టి విలువ ఏర్పడే ఆధునిక విధానం ఫలితంగా ఆ ఇబ్బందులు తొలిగిపోయి, మందబుద్ధికి సైతం అంక గణితం తేలికగా అర్థంపు అయ్యే సావకాశం ఏర్పడింది. కొన్ని వేల సంవత్సరాలుగా, గూడుకట్టుకొని వున్న సంకుచిత విధానాన్ని తొలంగించి, గణితశాస్త్రం అతి వేగంగా అభివృద్ధి కావడానికి ఈ ఆధునిక పద్ధతి దోహదమిచ్చింది. నిజానికి భారత దేశంలోని లెక్కల పద్ధతిని ఆధారంగా చేసుకొని యావత్తు శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం అభివృద్ధిచెందింది, ప్రాచీన భారతదేశం నాగరికతను అభివృద్ధి చేయడానికి విశేషంగా తోడ్పడిందని సగర్వంతో చెప్పవచ్చును.

ఇప్పుడు ప్రపంచ దేశాలన్నింటిలోను వాడుకలో వున్న ఈ పద్ధతికి దశాంశ పద్ధతి అని పేరు. ఈ పద్ధతిలో ఒక పూర్ణసంఖ్యలోని ఒక్కొక్క అంకె విలువ, పడి చేతిపైపు ఆఖరు అంకెనుంచి ఎడమ వైపుకు పోతున్నకొలదీ ఒక్కొక్క అంకె విలువ పదింతలు పెరుగుతుంది. అంటే ఒకట్లస్థానం, పదుల స్థానం, వందల స్థానం, వేల స్థానం.... ఎడమవైపువున్న ప్రతి అంకె విలువ దానికి కుడివైపున వున్న అంకె విలువకంటె పది రెట్లు ఎక్కువ. ఉదాహరణకు 777 చిన్న సంఖ్య తీసుకుందాం. 777 అంటే 700 + 70 + 7 అన్న మాట. సైమన్ స్టెవిన్ అనే ఆయన 1585 లో అంకెలలో దశాంశ పద్ధతిని కనిపెట్టారు. దానివల్ల ఒక పూర్ణ సంఖ్యను ఆ సంఖ్యలోని వంతును తేలికగా గుణించడానికి అవకాశం ఏర్పడింది. ఇంతేగాక అనేక ఇబ్బందులతో కూడిన భిన్నముల బాధ తొలగిపోయింది.

అంకెలలో దశాంశ పద్ధతిని, తూనికలకు కొలతలకు వర్తింపజేయడమే ప్రస్తుతం తలెత్తబడిన సంస్కరణ. అంతకు మించి తేడా ఏమీ లేదు. అతి సమగ్రమైన యీ దశాంశ పద్ధతిలో పొడుగు, తలము, ఘన పరిమాణం, బరువుల కొలమానానికి కనిష్ఠ ప్రమాణం మీటరు అని నిర్ణయించబడింది. ఈ విధానంలోని అంకెలన్ని విధిగా దశాంశపద్ధతి ప్రకారం ఉండవలసి వుండాలి.

ప్లాటినం, ఇరిడియంలతో తయారు చేయబడిన ఒకజత్తమీద రెండుగీతలు గీయబడివుంటాయి. ఆ గీతలమధ్య దూరానికి మీటరులని నామకరణం చేయబడింది. ప్రమాణంగా నిర్ణయించబడిన ఆ కొలబద్ద పారిస్‌కు సమీపంలోని సెవర్స్‌లనేచోట గల అంతర్జాతీయ దశాంశ కమీషన్ కార్యాలయంలో భద్రపరచబడింది.

కనిష్ఠ ప్రమాణంగా తీసుకోబడిన యీ మీటరును పదిదేత గుణించడం, పదిదేత భాగించడం ద్వారా ఒకకొలమానం ఏర్పాటు చేయబడింది. విజ్ఞాన శాస్త్రం, వర్తక, వాణిజ్య అవసరాలకు యీ పద్ధతి పూర్తిగా సరిపోయింది.

దశాంశ పద్ధతిలో కనిష్ఠ ప్రమాణంగా నిర్ణయించబడిన యూనిట్టును దశాంశాలచేత గుణించగా వచ్చే అంకెలకు గ్రీకు పేర్లు పెట్టబడ్డాయి. ఉదాహరణలు: డెకా (పదిరెట్లు) హెక్టో (వందరెట్లు) కిలో (వెయ్యిరెట్లు) అదేవిధంగా దశాంశాల భాగించగా వచ్చే వాటికి లాటిన్ పేర్లు పెట్టబడ్డాయి. ఉదాహరణకు: డెసి (పదిదంతు) సెంటి (వందదంతు) మిల్లి (వెయ్యోవంతు). మైన పేర్లూ కలపబడిన పేర్లను, మూడు ప్రాథమిక యూనిట్లయిన "మీటరు, లిటర్, గ్రాము" లలో దశాంశ పద్ధతిలోని యూనిట్లు పిలువబడుతున్నాయి. ఈ ప్రాథమిక యూనిట్లు అతి సామాన్య సంబంధం వుండడం మరొక విశేషం.

ఒక ఘన సెంటీమీటరు నీటి బరువును గ్రాముగా వ్యవహరిస్తాం. గ్రాము అతి చిన్నది. కాబట్టి సాధారణంగా కిలోగ్రాము ప్రత్యక్ష యూనిటుగా స్వీకరించబడింది. ఒక కిలోగ్రాము నీరు యొక్క ఘన పరిమాణం ఒక లీటరు అని పిలువబడుతున్నది.

చిన్న యూనిట్లను పెద్ద యూనిట్లలోకి మార్చడానికి అంగ్లమానం, దశాంశ పద్ధతులను పోల్చి చూద్దాం.

157 అంగుళాలు = పదమూడు 1/12 అడుగులు = 4 13/36 గజాలు.

157 సెంటీమీటర్లు = 15.7 డిసిమీటర్లు = 1.57 మీటర్లు.

ఆంగ్ల పద్ధతిలో అంగుళాలను అడుగులలోకి మార్చాలంటే, 12 పెట్టి భాగించాలి. ఇది మనం నోటి లెక్కగా చేయలేము. అందులో భిన్నాలు వస్తాయి. ఆ భాగారం కాగితంమీద చేయాలి. అడుగులను గజాలలోకి మార్చడానికి మూడు పెట్టి భాగించాలి. అంటే మిశ్రమ సంఖ్యను భాగించాలి. దశాంశ పద్ధతిలో ఇది అతి సులభం, ఒక యూనిట్టు నుంచి అంతకంటె పెద్ద దానిలోకి మార్చడానికి డెసిమల్ పాయింటును ఎడమచేత వైపు ఒక స్థానం ఎక్కువ చేస్తే సరిపోతుంది.

ఒక చెరువు ఘన పరిమాణాన్ని కనుక్కోవాలనుకోండి. ఆంగ్ల పద్ధతి ప్రకారం దశాంశ పద్ధతి ప్రకారం ఎల్లాచేయాలో తెలుసుకుందాం.

ఆంగ్ల పద్ధతి: ఆ చెరువు పొడుగు 8 అడుగుల 9¼ అంగుళాలు; వెడల్పు 6 అడుగుల అయిదున్నర అంగుళాలు; లోతు నాలుగడుగుల 3¼ అంగుళాలు వున్నాయి. ఆ చెరువు యొక్క ఘన పరిమాణం ఎంత? ఎన్ని గ్యాలనుల నీరు వుంది? ఆ నీటి బరువు ఎన్ని పౌనులు?

దశాంశ పద్ధతి:—చెరువు పొడుగు 2.68 మీటర్లు, వెడల్పు 1.97 మీ